## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ టి.అమర్ నాథ్ గౌడ్

## రిట్ పిటిషన్ నెంబరు.20752/2007

**ఉత్తర్వు:**

ఆమె భర్త ముక్కాముల హరి ప్రసాద్ అల్ప సంఖ్యాక వర్గ సంక్షేమ శాఖలో డ్రైవరుగా పనిచేయుచుండగా తన అర చేతిలో తగిలిన స్వల్ప గాయమునకు 14-08-2006న సెక్రటేరియట్ దవఖానాలో డాక్టర్ ను సంప్రదించెననునది పిటిషనరు యొక్క వ్యాజ్యము వైద్య మందించు సందర్భములో, పిటిషనరు భర్త యొక్క ఎడమ పిరుదు కండరముపై డాక్టర్ టి టి. ఇంజక్షన్ ఇచ్చెను. ప్రతి చర్య కారణంగా, అది తీవ్ర ఆరోగ్య పరమైన సమస్యలకు దారి తీసెను. ఆ తర్వాత, పిటిషనరు భర్త వనస్థలిపురం ప్రభుత్వ ఆసుపత్రి, కామినేని హాస్పిటల్, మరియు హైదరాబాద్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్ లో చికిత్స తీసుకున్నప్పటికి, అతను బ్రతకలేదు, మరియు 07-09-2006న ఉస్మానియా ఆసుపత్రి లో మృతి చెందెను. సెక్రటేరియట్ ఆసుపత్రిలో డాక్టర్ ఇచ్చిన టి టి. ఇంజక్షన్ సూది ద్వారా గేస్ గేంగ్ వ్యాధితో పిటిషనరు చనిపోయనని డాక్టర్లు అభిప్రాయ పడినారు.

2. ఆమె భర్త ఏకైక సంపాదనపరుడని మరియు అతని ఆకస్మిక మరణం వలన, ఆమె కుటుంబం మొత్తం దిక్కు లేని వారయ్యడనునది, కూడా పిటిషనరు వ్యాజ్యము. ఆమెకు ఒక ఉద్యోగము ఇస్తారని, మరియు నష్టపరిహారం కొరకు చర్యలు తీసుకుంటామని, పిటిషనరుకు ప్రతివాదులు హామీ ఇచ్చినారు. ఆమెకు ఉద్యోగం ఏర్పాటు చేయాలని మరియు వారు వాగ్దానం చేసినట్లుగా పరిహారం చెల్లించాలని పిటిషనరు ప్రతివాదులకు అనేక నివేదనలు చేసినప్పటికే, ఆమె వెచ్చించిన వైద్య ఖర్చులు నిమిత్తం, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి

రూ.25,000/-లు ఆమోదించటం తప్ప, ప్రతివాదులు ఎటువంటి చర్యలు తీసుకొనలేదు. పైన పేర్కొన్నట్లుగా, ప్రతివాదుల అలసత్వమును సవాలు చేస్తూ, ఆమె భర్త చావుకు రూ.10 లక్షల మొత్తాన్ని ఇవ్వాలెనని, మరియు ఆమెకు ఒక ప్రభుత్వ ఉద్యోగము ఏర్పాటు చేయాలని, ప్రతివాదులను ఆదేశించాలని కోరుతూ పిటిషనరు ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేసెను.

3. రికార్డుల నుండి చూసిన దానిని బట్టి, మృతుడు ఆరోగ్య వంతుడని మరియు స్వల్ప నొప్పి విషయంలో ఆసుపత్రికి వెళ్లేను. ఏది ఏమైనా, ప్రభుత్వ డాక్టర్ నిర్లక్ష్యం కారణంగా అతను జీవితం కోల్పోయాడు. అంతేకాక, భర్త చనిపోవుట వలన పిటిషనరు కుటుంబం సంపాదనపరుణ్ణి మరియు మృతుని ప్రేమ మరియు అభిమానం కోల్పోయారు. ఇంజక్షన్ అనేది గాయం చేసే ప్రక్రియ అది, మృతుని చేతిలోకి వ్యాధి సంక్రమింప చేసింది. వ్యాధి సోకిన సూది వలన జరిగింది, అది ప్రభుత్వం సరఫరా చేసింది. ప్రభుత్వ డాక్టర్ నిర్వర్తించిన నిర్లక్ష్య మరియు ప్రమాణం లేని ప్రక్రియను తెలియ చేస్తుంది. పిటిషనరు భర్త ప్రభుత్వ సరఫరా చేసిన రోగ సంక్రమితమైన సూది వలన చనిపోయెను. అందువలన ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వము, ప్రతివాది యొక్క నిర్లక్ష్యమునకు సంబంధించిన వ్యాజ్యము.

4. నష్టపడిన కుటుంబానికి ఎక్స్-గ్రేషియా లేక నష్టపరిహారం చెల్లించుటకు చట్టంలో నిర్ధిష్ట ఏర్పాటు లేనప్పటికి, ఎటువంటి పరిహారం ఇవ్వకుండా పిటిషనరు విషయంలో త్రోసి పుచ్చలేము. వారు బ్రతుకు తెరువును పొందుటకు వారికి సాయం చేయుటే కాకుండా, మంచి జీవితాన్ని సాగించు శక్తి నివ్వటానికి శ్రేయో రాజ్యం ఉన్నది. ప్రజల కోసం చట్టాలు చేయబడినవి కానీ చట్టాల కోసం ప్రజలు చేయబడలేదు. ప్రస్తుత కేసులో, పిటిషనరు పట్ల ప్రభుత్వం తన

బాధ్యతను కాదన లేదు.

5. ఎక్స్-గ్రేషియా మరియు పరిహారముల అన్యాయము అవసరము మరియు ఆక్స్ ఫర్డ్ డిక్షనరీ ప్రకారం, అవి ఈ క్రింది విధంగా చదువబడును:

> “ఎక్స్-గ్రేషియా”:- (చెల్లింపుకు సంబంధించి ఏ విధమైన శాసన పరమైన కారణంగా కాదు నైతిక బాధ్యత భావం నుండి చేయబడునది.
>
> **పరిహారం:-** నష్టం, బాధ మరియు గాయములను పరిహరించుటకు ప్రధానంచేయబడునది”

6. కరెంటు స్తంభం మీద, రిపేర్ పనికి హాజరౌతుండగా కరెంటు తగిలి భుజం వరకు కుడి చేయ కోల్పోయిన ఒక కరెంటు పనిచేయు వాని కేసు, రిట్ అప్పీలు నెం.919/2016ను, ఈ కోర్టు యొక్క ద్విసభ్య ధర్మాసనం పరిష్కరించినది మరియు 28-09-2016 తేది ఉత్తర్వు ద్వారా అతని విద్యర్వతలపై శాశ్వతంగా కాకపోయిన అతనికి సరిపడు కనీసం అకష్మిక నియమకంగా, నష్ట పరిహారంగా ఇవ్వవలెనని ప్రతివాదులనుఆదేశించెను.

7. ఒక చట్టము క్రింద పరిహారం కోరు పిటిషనరు యొక్క హక్కు బలపర్చు ఏ ఆధారమును పిటిషనరు యొక్క విద్యావంతుడైన న్యాయవాది సమర్పించనప్పటికీ, ప్రభుత్వ వైద్యుని నిర్లక్ష్యమైన చర్య మరియు, పిటిషనరు భర్త యొక్క చావుకు దారి తీసిన నాసిరకపు మందు, దృష్టిలో ఉంచుకుని, పిటిషనరు నష్ట పరిహారమునకు అర్హులని ఈ కోర్టు యొక్క ప్రాధమిక

అభిప్రాయము.

8. పరిహారం పరిమాణం నిర్ణయించుటకు సంబంధించినంత వరకు, పరిహారం ఇవ్వటంలో, 1988 మోటార్ వెహికిల్స్ చట్టం, పరిగణించదగిన సమీప శాసనము.

9. చనిపోయిన తేదీ నాటికి పిటిషనరు భర్త వయసు 48 సం.లు మరియు అల్పసంఖ్యాకుల సంక్షేమ శాఖలో డ్రైవరుగా పనిచేయుచుండెను. అతని నెలసరి ఆదాయం రూ.10,000/- లుగా తీసుకొనవచ్చును. అది రూ.1,20,000/-గా సంవత్సరమునకు ఉండును. అతని స్వంత ఖర్చులను గాను 1/3వ వంతు మినహాయించినట్లయితే అతని సరాసరి ఆదాయము రూ.80,000/-**శ్రీమతి సరళా వర్మ మరియు ఢిల్లీ ట్రాన్స్ పోర్టు కొర్పోరేషన్**1 లో గౌరవనీయ సుప్రీం కోర్టు నిర్దేశించిన నిష్పత్తి ప్రకారం మృతుని వయస్సు కొరకు '13' గుణకము అందువలన, రూ.10,40,000/-(రూ.80,000X13) నష్టపరిహారము. మృతుని, భార్యయైన పిటిషనరు జీవిత భాగస్వామిని ప్రేమ మరియు అభిమానములను కోల్పోయినందున, ఉత్తర క్రియ ఖర్చులో, మరియు **ఇతర ఖర్చులు కొరకు అర్హురాలైనది రమీలాబెన్ చినూభాయ్ పర్మార్ మరియు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ**2 కేసులో సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం, సంప్రదాయక ఖర్చుల నిమిత్తం రూ.50,000/- అనుమతించదగినవి. రూ.10,00,000/-లు మించి పిటిషనరు పరిహారమునకు అర్హులైనప్పటికి, రిట్ పిటిషనులో, పిటిషనరు రూ.10,00,000/- మొత్తాన్ని క్లెయిముగా కోరినందున వలన, పరిహారమును ఈ కోర్టు రూ.10,00,000/-లకు మాత్రమే పరిమితము చేసినది.

10. పిటిషనరు మరియు మృతునికి ఇద్దరు కొడుకులని మరియు వారు బాగా చదువుకున్నారని మరియు వారు ఆధారపడి లేరని మరియు పిటిషనరు తప్ప

పేరెవరు ఆధారపడిన వారు లేరని, పిటిషనరు యొక్క ప్రాజ్ఞ న్యాయవాది నివేదించెను.

11. ఆమెను ఉద్యోగం ఇవ్వవలెను పిటిషనరు క్లెయిముకు సంబంధించి, అది పరిగణించ విలుకాదని, చాలా కాలం గడిచిపోయిన తరువాత, కేసులోని వాస్తవములు మరియు పరిస్థితుల దృష్ట్యా పరిహారం ఇవ్వడం ద్వారా న్యాయం జరుగునని ఈ కోర్టు భావించుచున్నది.

[1] 2009 (6) ఎస్ సి సి 121

[2] చట్టాలు (ఎస్ సి) 2014-4-67

12. ఆమె భర్త చనిపోయినందుకు పరిహారముగా, పిటిషనరుకు, ఈ ఉత్తర్వు ప్రతి అందిన మూడు మాసములలోగా రూ.10,00,000/- (పది లక్షల రూపాయలు మాత్రమే) చెల్లించవలెనని ప్రతివాదులను ఆదేశించుచూ రిట్ పిటిషన్ అనుకూలంగా పరిష్కరించబడినది. ఈ రిట్ పిటిషనర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పై వేసినప్పటికే, ప్రతివాదులు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు కనుక, దానిని తెలంగాణా రాష్ట్రముగా చదువవలెనని పేర్కొను అవసరం లేదు. ఈ సంఘటన హైదరాబాదులో జరిగింది మరియు పిటిషనరు భర్త తన సర్వీసు చేసేయున్నాడు మరియు హైదరాబాదులో చనిపోయినాడు మరియు ఇందు మూలంగా ఇచ్చిన ఉత్తర్వు తెలంగాణా రాష్ట్రానికి జారీ చేయబడినది. ఏవైనా ఇతర పిటిషన్లు ఉన్నట్లయితే అవి ముగించబడినవి.

**టి.అమర్ నాథ్ గౌడ్, న్యాయమూర్తి**

తేదీ: 30-08-2018